# సామూహిక శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పాశిం



**గూడూరు,పెన్ పవర్,జూలై 14**

చిట్టమూరు మండలం సూపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం భాగంగా 10వ రోజు మెట్టు పంచాయతీ నందు డోర్ టూ డోర్ ప్రచారం లో గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. అందులో భాగంగా జరుగుతున్న సామూహిక శ్రీమంతం కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నప్రాసన, సారే లు అందించి ఆశీర్వదించారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# ఇది గాయత్రి లిక్కర్ మార్ట....
# లేక బ్రాందీషాపా... లేక బార్ అండ్ రెస్టారెంటా...

## ప్రజలకు అర్థం కానీ మిలియన్ డాలర్ల ప్రశ్న....?

## ఊసరవెల్లి లాగా రోజుకు పేరు మారుతున్న ఈ మద్య దుకాణం.

**కావలి పెన్ పవర్ జూలై 14**

కావలి పట్టణంలో స్థానిక బిజిలి బజారుకి గుడికి అత్యంత సమీపంలో గాయత్రి మార్ట్ బ్రాందీ షాప్ బార్ అనబడే ఈ మద్యం దుకాణం కావలి నడిబొడ్డు సెంటర్లో నిర్వహిస్తున్నారు . నిత్యము ట్రంక్ రోడ్లో ఉదయం నుండి రాత్రి వరకు మహిళలు అధికారులు ఉద్యోగస్తులు నిరంతరము ఇదే మార్గంలో ప్రయాణిస్తుంటారు. కావలి పట్టణానికి నడి సెంటర్ అయిన ఈ సెంటర్లో అది మారట్టా.. మద్యం షాపా... బార్ షాపా... ప్రజలకే అర్థం కాకుండా నిత్యము మద్యం సేవించి అక్కడ ప్రజలు వీరంగం సృష్టిస్తున్నారు . ఎక్సైజ్ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. ఎవరైనా గ్రామీణ ప్రాంతాల వారు ఒక నాలుగు క్వార్టర్ బాటిల్లు ద్విచక్ర వాహనం మీద పెట్టుకుపోతుంటే అది ఎవరైనా గమనించి ఎక్సైజ్ అధికారులకి సమాచారం ఇస్తే వారిని పట్టుకుని మాత్రం తీసుకొచ్చి కేసులు అయితే నమోదు చేస్తారు. నిత్యము రద్దీ ఉండే ప్రాంతాల్లో ఇటువంటి బార్ అండ్ రెస్టారెంట్ లాగా తలపిస్తున్న ఈ షాపుకు మాత్రం ఎక్సైజ్ అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారు తెలియడం లేదని ప్రజలు, ప్రజా సంఘాలు, మహిళలు, తమ మనసులో ఉన్న ఆవేదన వ్యక్తపరుస్తున్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఎన్. డి. ఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడ కూడా బెల్టు షాపులు నిర్వహించకూడదు. దేవుని మందిరానికి, పాఠశాలలకు మినిమం ఇంత దూరంలో మద్యం దుకాణాలు ఉండాలని ప్రభుత్వం జీవో ప్రకటించినప్పటికీ, ప్రభుత్వ ఆదేశాలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ఈ మాట ద్వారా రెస్టారెంట్ నిర్వహిస్తున్నారు.. ఎక్సైజ్ అధికారులు మాత్రం వారు ఎందుకనో మౌనంగా ఉంటూ గ్రామీణ ప్రాంతాల్లో కొంతమందిని ఎన్నుకొని ఏదో ప్రభుత్వానికి నామ్ మాత్రమే కేసులు చూపించాలి కాబట్టి ఒక ఐదు, లేక పది మద్యం సీసాలో తీసుకువచ్చి పాత్రికేయుల ముందు ప్రవేశపెట్టి సమాచారం గ్రూపుల్లో పెడుతున్నారు . అంతేకానీ నిజంగా కావలి నియోజకవర్గం లో బెల్ట్ షాపులు ప్రతి నెల మామూళ్ల తీసుకొని ఏ విధంగా అధికారులు విధులు నిర్వహిస్తున్నారో ప్రజలకు, ఉన్నత అధికారులకు అందరికీ బహిరంగంగా తెలిసిన విషయమే. ఐతే ఎన్డీఏ కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి షుమారు సంవత్సరం రోజులు దాటిపోయినప్పటికీ పత్రికల్లో, సోషల్ మీడియాలో మద్యం ఏరులై పారుతుందని ప్రచురించినప్పటికీ, విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ ఓపెన్ బ్రాందీ షాపులు, నైట్ సేల్స్ నిర్వహిస్తున్నప్పటికీ వాళ్ళని మాత్రం చూసి చూడనట్టుగా వెళ్తున్నారు. మరి ఈ విషయంపై జిల్లా ఉన్నత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు, మరి వారి యొక్క ఉద్దేశం ఏమిటి అనేది ప్రజలకు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. అంతేకాకుండా వీరి వెనుక రాజకీయ పలుకుబడి ఏమైనా ఉందా....













లేకపోతే అధికారులు మామూలు మత్తులో మునిగిపోయారా... ? ఏమిటి అనేది అర్థం కాని ప్రశ్నగా ప్రజలకు మిగిలిపోయింది. ఏమీ లేకపోతే కావలి పట్టణంలో నడిబొడ్డున రాత్రిపూట ఏ విధంగా సంతను తలపిస్తున్నట్లు అక్కడ ఉంది ఒకే బ్రాందీషాప్, మార్ట్ ఒకసారి గాయత్రి మార్ట్ఒకసారి, బార్ షాప్ఒకసారి, ఇన్ని పేర్లు పెట్టి మారుస్తున్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు, ఒక్కసారి విజిలెన్స్ అధికారులు ఈ షాప్, సంబంధిత అధికారుల మీద మీద దృష్టి సాధించాలని ప్రజలు, ప్రజా సంఘాలు మహిళలు ముఖ్యంగా కోరుకుంటున్నారు.

# వెబ్ ల్యాండింగ్ ప్రక్రియను ఆర్డీవోలు స్వయంగా పర్యవేక్షించాలి

### రీ సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించి ఆర్ఓఆర్ లను వెంటనే పబ్లిష్ చేయాలి

### జాయింట్ కలెక్టర్ విద్యాధరి





**చిత్తూరు పెన్ పవర్ జూలై 14**

వెబ్ లాండింగ్ ప్రక్రియను తహశీల్దార్ లతో సమన్వయం చేసుకొని ఆర్డీవోలు స్వయంగా పర్యవేక్షించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి ఆదేశించారు. సోమవారం జిల్లా సచివాలయం లోని జేసీ చాంబర్ నుండి పీజీఆర్ఎస్ దరఖాస్తుల పెండెన్సీ,ఇంటిపట్టాలు, సీసీఆర్సి కార్డులు పంపిణీ,జాయింట్ ఎల్పిఎం లపై డిఆర్ఓ మోహన్ కుమార్ తో కలిసి ఆర్డీవోలు, తహశీల్దార్లతో జేసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ.. వెబ్ ల్యాండింగ్ సంబంధించి తహశీల్దార్ల నుండి ఒరిజినల్ ఫైల్స్ ని తెప్పించుకొని ఆర్డీవోలు తమ కార్యాలయంలో స్వయంగా పరిశీలించి కలెక్టరేట్ కు పంపాలన్నారు.ఈ ప్రక్రియకు అదనపు సిబ్బంది అవసరమైతే మండలాల నుండి సిబ్బందిని కేటాయించు కోవాలాన్నారు. అర్జిదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా స్లాట్లు ఇచ్చి దరఖాస్తులను స్వీకరించాలన్నారు. రీ సర్వేకు సంబంధించి జిల్లాలో మొదటి దశలో 31 గ్రామాలలో ప్రక్రియ చేపట్టడం జరిగిందని, రీసర్వే పూర్తి అయిన గ్రామాలకు సంబంధించి ఆర్ఓఆర్ లను ఆర్డీవోలు వెంటనే పబ్లిష్ చేయాలని,మిగిలిన గ్రామాలలో తహశీల్దార్లతో సమన్వయం చేసుకొని ఆర్డీవోలు నెలాఖరు లోపు 13 నోటిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత రెండు నెలల నుండి ఎఫ్ పి షాపుల వద్దనే రేషన్ పంపిణీ చేపట్టడం జరిగిందని, సివిల్ సప్లై అధికారులు డీలర్లతో సమీక్ష చేసుకొని వృద్ధులు, వికలాంగులకు ఇంటింటి రేషన్ పంపిణీ ఈనెలాఖరు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్వాడి స్కూల్ లకు రేషన్ పంపిణీలో భాగంగా డీఎస్ఓ,డిఎం లు స్టేజ్ 2 కాంట్రాక్టర్ల ద్వారా నెలాఖరులోపు రేషన్ పంపిణీకి చర్యలు చేపట్టాలన్నారు. మండలాలలో తహశీల్దార్లు సిడిపిఓలతో సమన్వయం చేసుకొని రేషన్ అందని అంగన్వాడి కేంద్రాలను ఎఫ్ పి షాపులతో మ్యాపింగ్ చేసి రేషన్ అందించాలన్నారు. మ్యుటేషన్ సంబంధించి బిఎండ్ ఎస్ ఎల్ ఎ స్థాయిలోని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.పిజిఆర్ ఎస్ ద్వారా అందే ప్రతి దరఖాస్తును తహశీల్దారులు నిర్దేశిత కాలంలోపు పరిష్కరించాలని, సిసిఆర్సి కార్డుల పంపిణీ వచ్చేవారం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటిపట్టా కొరకు అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులు గుర్తించి, ఇంటిపట్టా మంజూరు కొరకు సిఫార్సు చేయాలని ఆదేశించారు. జీవో ఎంఎస్ 30 ద్వారా భూమి ఆక్రమించుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారులకు భూమి క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.తహశీల్దార్లు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి జాయింట్ ఎల్ పి ఎం దరఖాస్తులను పురస్కరించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు డిస్ట్రిక్ట్ ల్యాండ్స్ అండ్ సర్వే ఏడి జయరాజ్,డీఎస్ఓ శంకరన్,డిప్యూటీ కలెక్టర్లు అనుపమ, విజయలక్ష్మి,కలెక్టరేట్ సెక్షన్ సూపర్ ఇంటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై నిరాధార

# ఆరోపణలు తగవు

### ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్య



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూలై 14**

తమ వద్ద పనిచేస్తున్న డ్రైవర్ని హత్య చేశారన్న నేరారోపణలతో అరెస్ట్ అయిన జనసేన నాయకులు కోట వినుత, కోట చంద్ర బాబు ఎమ్మెల్యే సుధీరన్న పై నిరాధార ఆరోపణలు చేయటం తగదు అని. ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం. సుబ్బయ్య అన్నారు. జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జ్ కోట వినుత, కోట చంద్రబాబుతో పాటు మరో ముగ్గురిని కోట వినుత దగ్గర పనిచేస్తున్న డ్రైవర్ రాయుడు ను హత్య చేశారన్న ఆరోపణలతో చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం రాత్రి చెన్నైలో కోర్టుకు తీసుకుని వెళ్లేటప్పుడు కోటా వినుత దంపతులు తమ తప్పేమీ లేదంటూ ఇదంతా కావాలనే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేశారు అని ఆరోపించడంపై సోమవారం ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం. సుబ్బయ్య పత్రిక ప్రకటన ద్వారా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారిపై నేరారోపణ వచ్చినప్పుడు దాన్ని నిరూపించుకునే బాధ్యత వారిదే అని అన్నారు. అలా చేయకుండా ఇతరులపై అబాండం మోపటం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే సుధీరన్న ఎలాంటి వారో నియోజకవర్గ ప్రజలందరికీ తెలు సన్నారు. అనవసరంగా తమ ఎమ్మెల్యే పై ఇలాంటి నిందలు వేస్తే ప్రజలే తిరగబడే పరిస్థితి వస్తుందన్నారు. ఎన్నికల ముందు నుంచి సుధీరన్న గెలుపు కోసం ఏనాడు ఆ దంపతులు పనిచేయలేదని గుర్తు చేశారు. అఖండ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచిన సుధీరన్న పై ఆనాటి నుంచి విషం చిమ్ముతున్నారని అన్నారు. హత్యకేసులో అరెస్ట్ అవటంతో వారు ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. అలాంటి వారు చేసే ఆరోపణలను నమ్మే పరిస్థితుల్లో నియోజకవర్గ ప్రజలు లేరని అన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారావచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలి

## రీఓపెన్ కి తావు లేకుండా ఆర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి 1జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





**చిత్తూరు పెన్ పవర్ జూలై 14**

ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీఓపెన్ కి ఆస్కారం లేకుండా, నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను ఆయన స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింటు కలెక్టరు జి.విద్యాధరి,ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్ తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్,ఆర్డీవో శ్రీనివాసులు,డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని,ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు.పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు.రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు.ఈనెల 21వ తేదీన నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమం నందు భూ సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఆరోజు సంబదిత ఎమ్మార్వోలు, డిప్యూటీ తాహసిల్దార్లు కచ్చితంగా నివేదికలతో రావాలని ఆయన ఆదేశించారు.ఈకార్యక్రమంలో మొత్తం 299 అర్జీలు,శాఖల వారీగా అర్జీల వివరాలిలా.. రెవిన్యూ శాఖకు సంబంధించి 198, పోలీసుశాఖ 9, పంచాయతీ రాజ్ 4, విద్యాశాఖ 7,ఐసిడిఎస్ 1,డిసేబుల్ వెల్ఫేర్ 5, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ 1, దేవదాయ శాఖ 1, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ 3,డిఆర్డిఏ 17, డ్వామా 5,విద్యుత్ శాఖ 5,పౌరసరఫరాల శాఖ 6,మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ 4, పశుసంవర్ధక శాఖ 1, పట్టు పరిశ్రమల శాఖ 1, డిసిహెచ్ఎస్ 1, గురుకులం 14,డీఎం హెచ్ ఓ 1,భూగర్భ గనుల శాఖ 1,సర్వ శిక్ష అభియాన్ 5,ఉద్యాన శాఖ 2,రహదారులు మరియు భవనముల శాఖ 2,ఎంపీడీవో వి.కోట 1,ఎల్.డి.ఎం 2, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ 1,స్నాతక విద్య 1 వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్,జిల్లా జాయింట్ కలెక్టర్,ట్రైనీ కలెక్టర్,డి ఆర్.ఓ,ఆర్డిఓ,డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మిలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి..

## నష్టపరిహారం చెల్లించాలని నిరసన





**సీతారామపురం పెన్ పవర్ఃజూలై 14**

జాతీయ రహదారి 167బి నిర్మాణంలో పొలాలు పండించుకునేందుకు ఉపయోగించే బావిని కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం సీతారామపురం మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట గుండుపల్లి సర్పంచ్ చప్పిడి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గుండుపల్లి గ్రామానికి చెందిన కొందరు రైతులు నిరసన చేపట్టారు. అనంతరం తహసిల్దార్ పి.కృష్ణారెడ్డి కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారామపురం మండలంలోని మారం రెడ్డి పల్లి రెవెన్యూ పరిధిలో గల గుండుపల్లి గ్రామం మీదుగా వెళ్లిన 167 బి జాతీయ రహదారి పనులలో భాగంగా సర్వే నెంబర్ 153-7 లో చప్పిడి వెంకటసుబ్బయ్య తండ్రి వెంకటరెడ్డి పొలానికి ఆనుకున్న గ్రామానికి చెందిన సుమారు 18 మంది రైతులకు సంబంధించిన ఉమ్మడి బావి ఉందని, ఆ బావి పై సుమారు 12 ఎకరాల వ్యవసాయ భూమి ఆధారపడి ఉందన్నారు. అయితే రోడ్డు నిర్మాణంలో భాగంగా బావిని పూర్తిగా పూడ్చడం జరిగిందని, గతంలో మండల రెవెన్యూ అధికారులు సర్వే చేసేటప్పుడు రికార్డులలో ఆ బావిని చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇటు పంటలు పండించుకునేందుకు బావిని కోల్పోయామని అటు బావి కోల్పోయినందుకు కనీసం నష్టపరిహారం కూడా పొందలేదని వారు వాపోయారు. అయితే గతంలో ఈ సమస్యపై ప్రత్యేక గ్రీవెన్స్ డే లో ఆర్డీవో కు వినతి పత్రాల ద్వారా సమస్యను తెలియజేసినప్పటికీ మండల రెవెన్యూ అధికారులలో ఎటువంటి చలనం లేదని వాపోయారు. జాతీయ రహదారి కి భూములు అప్పగించే క్రమంలో రెవెన్యూ అధికారులు సర్వే చేసిన రికార్డులలో బావి వివరాలు చూపించకపోవడం తో నష్టపరిహారం నగదు మంజూరు కాలేదని, కాబట్టి ఇప్పటికైనా మండల రెవెన్యూ అధికారులు స్పందించి నేషనల్ హైవే 167 బి రహదారికి కోల్పోయిన బావికి నష్టపరిహారం మంజూరు చేయాలని రైతులు కోరారు.

# కోరిడ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం









**కావలి పెన్ పవర్ జులై 14**

కావలి పట్టణంలో స్థానిక బాపూజీ నగర్ లో రావెల జైపాల్ ఆధ్వర్యంలో కోరీ స్వచ్ఛంద సేవా సంస్థను గత కొన్ని సంవత్సరగాలుగా నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే, ఈ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా కావలి నియోజకవర్గం లోని నిరుపేద గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు అందించిన ఘనత ఈ సంస్థకే దక్కిందని ఆ విధంగానే సోమవారం కొరిడ్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థలు పనిచేస్తున్న నిరుపేద ప్రజలకు ఉచితంగా కంటి వైద్యం డాక్టర్. సుధాకర్ వైద్యశాలలో నిర్వహించారు. అనంతరం కంప్యూటర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు డాక్టర్ సూచనల మేరకు అందించడం జరిగింది. అంతేకాకుండా రానున్న రోజుల్లో ఈ సంస్థ ద్వారా ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రావేల జైపాల్ తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరానికి అధిక సంఖ్యలో జనాలు పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో కోరిడ్ సంస్థ సూపర్వైజర్ దంతం సునీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యతో ఉజ్వల భవిష్యత్తు

## ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ కోటేశ్వరబాబు



**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 14**

విద్యతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ప్రముఖ సంఘ సేవకులు, ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, ఏపీడబ్ల్యుజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం చెంచులక్ష్మీ కాలనీలోని ప్రభుత్వ మోడల్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు సోమవారం విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యాసామగ్రి పంపిణీ కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో చెంచులక్ష్మీ కాలనీలోని పాఠశాలలో 65 మంది విద్యార్థిని విద్యార్థులకు నోటుపుస్తకాలు, పలకలు వంటి విద్యాసామగ్రిని అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటేశ్వరబాబు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాదన్నారు. ఉన్నత చదువులు చదువుకుని జీవితంలో గొప్పస్థాయికి ఎదగాలన్నారు. చదువుతో గౌరవం, విలువలు లభిస్తాయని తెలిపారు. కష్టంగా కాకుండా ఇష్టపడి చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలన్నారు. తద్వారా కన్నతల్లిదండ్రులు, విద్యనేర్పిన గురువులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని అకాంక్షించారు. పేద విద్యార్థుల విద్యకు తనవంతుగా సాయం అందించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నానని చెప్పారు. అందులో భాగంగానే ప్రతియేటా విద్యా సామగ్రి, పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేస్తున్నానని తెలిపారు. విద్యలో ప్రతిభ చూపి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులను కూడా అందించిన విషయాన్ని గుర్తుచేశారు. అనంతరం కోటేశ్వరబాబు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి పురుషోత్తం ,షేక్ మస్తాన్, ప్రధానోపాధ్యాయులు రమణ దాసు, ఉపాధ్యాయులు, ఉదయ్ కుమార్ చిరంజీవులు ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్‌తో ఇంటిని కబ్జా చేసే ప్రయత్నం

## కలెక్టర్,ఎస్పీకి గిరిజన మహిళ ఫిర్యాదు





**గూడూరు, పెన్ పవర్, జూలై 14**

చిల్లకూరు కృష్ణాపురానికి చెందిన గిరిజన మహిళ కొమరగిరి సీతారామమ్మ తన నివాసాన్ని అక్రమ రిజిస్ట్రేషన్ ద్వారా కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసింది. ప్రభుత్వ సహాయంతో నిర్మించిన ఇంటిపై సర్వే నంబర్లను తారుమారు చేస్తూ, అప్పు పేరుతో తన వద్ద సంతకాలు తీసుకుని, తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆమె ఆరోపించారు. తన మనుమరాలికి వైద్యం కోసం బెల్లంకొండ ధనలక్ష్మి కుటుంబం వద్ద రూ.50,000 అప్పు తీసుకోగా, వారు ఖాళీ పత్రాలపై సంతకాలు తీసుకుని, అనంతరం ఇంటిని తమదిగా చెప్పి ఖాళీ చేయమంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆమె వాపోయారు. తాను చేసిన పలు ఫిర్యాదులు ఫలితం లేకపోవడంతో చివరకు జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు జాతీయ ఎస్టీ కమిషన్‌కు పీ.జీ.ఆర్.ఎస్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాను నిరుపేద గిరిజన మహిళనని, తన ఇంటిపై మోసం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# గణేష్ నవరాత్రి కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కావలి పెన్ పవర్ - (ఆర్సీ ఇంచార్జ్) జులై14**

శ్రీ కలుగోళ శాంభవి దేవి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్న 9వ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు సంబందించిన కరపత్రాలను ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం ఆవిష్కరించారు.. ఆగస్టు 27వ తేదీ నుండి సెప్టెంబర్ 4 వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మలిశెట్టి వెంకటేశ్వర్లు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ దేవత ఉత్సవ కమిటీ గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి పెన్ పవర్ జూలై 14**

కావలి పట్టణంలో గ్రామ దేవత శ్రీ కలుగోల శాంభవి దేవి ఆలయ ప్రాంగణంలో అత్యంత వైభవంగా ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుటకు గణేష్ ఉత్సవ కమిటీ మానస థియేటర్ సెంటర్ వారు నిర్ణయించారు. సోమవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆగస్టు 27వ తేదీ నుండి సెప్టెంబర్ 4 వరకు జరుగు గణేష్ ఉత్సవ కార్యక్రమ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మాజీ ఏఎంసి, చైర్మన్ వెంకటేశ్వర్లు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి సబ్ డివిజన్ ఆర్డిఓ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ సమితి వ్రాయునది

## రాయుడు మృతి పై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి



**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 14**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని జనసేన వినూత కోట కారు మాజీ డ్రైవర్ సిహెచ్ శ్రీనివాసులు అలియాస్ రాయుడు మృతి ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరపాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ సమితి కోరుతున్నది 2019 సంవత్సరం నుండి తమ వద్ద ఎంతో నమ్మకంగా ఉన్న రాయుడును జనసేన నేతలు ఎందుకు హత్య చేశారో శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది, రాయుడు హత్యకు వ్యక్తిగత కారణాల లేక రాజకీయ కారణాలో విచారణ అధికారులు తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు కావున మీరు ఈ సమస్యపై స్పందించి జ్యుడీషియల్ విచారణ జరిపిస్తారని కోరుకుంటున్నాం.

# రెడ్డి అభ్యుదయ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**పలమనేరు పెన్ పవర్ జులై 14**

పలమనేరు నియోజకవర్గ రెడ్డి అభ్యుదయ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం (ఆర్ఎఎస్ఎస్) ఎన్నిక మండలం లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ నందు సోమవారం జరిగింది.అందులో భాగంగా నియోజకవర్గ రెడ్డి కుటుంబ సభ్యులు అందరూ సమావేశమై ఏకగ్రీవంగా అధ్యక్ష కార్యదర్శులును ఎన్నుకున్నారు.రెడ్ల అభ్యుదయం కోసం,మరియు సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం పనిచేస్తుందని రెడ్డి సోదరులందరూ అన్నారు.నూతన కార్యవర్గంలో అధ్యక్షులు జయరాం రెడ్డి (పెద్దవెలుగుటూరు) ఉపాధ్యక్షులుగా రవిచంద్రరెడ్డి(కీలపట్ల), చంద్రారెడ్డి (వి.కోట సి.ఎల్లగరం) జనరల్ సెక్రటరీ వెంకటమునిరెడ్డి (నక్కపల్లి) జాయింట్ సెక్రటరీ వేమారెడ్డి (ముదరంపల్లి),గంగాధర్ రెడ్డి(తాతిరెడ్డిపల్లి) కోశాధికారి ప్రతాప్ రెడ్డి (ఏడూరు)పిఆర్ఓ గా శీనురెడ్డి (జరవారిపల్లి), మంజునాథ్ రెడ్డి (కంచిరెడ్డిపల్లి) అడ్వైజర్ కిషోర్ గౌడు (బైరెడ్డిపల్లి), అమరనాథ రెడ్డి(గంగవరం),మల్లీశ్వర్ రెడ్డి (కాప్పల్లి) గౌరవ అధ్యక్షులు నాగరాజ రెడ్డి(మొసళ్ళమడుగు),రవికుమార్ రెడ్డి (ఇల్లూరు)లతో పాటు 25మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ గా ఎన్నికైనారు.ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. అందరూ శక్తివంచన లేకుండా రెడ్డి అభ్యుదయానికి పని చేస్తామని తెలిపినారు. కమిటీ సభ్యులకు పలువురు రెడ్డి సోదరులు అభినందనలు తెలిపారు.



## ఈ నెల 18వ తేదీ భక్తులకు శాకంబరీ దేవి అలంకారంలో దర్శనమివ్వబోతున్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారు

ఈఓ ప్రసన్నలక్ష్మి వెల్లడి



**సూళ్లూరుపేట, పెన్ పవర్, జూలై 14**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లో వెలసిన శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారు జులై 18 వ తేదీన శాకాంబరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వబోతున్నట్లు ఆలయ ఈవో ప్రసన్నలక్ష్మి మీడియా సమావేశంలో తెలియపరిచారు.భక్తులు అమ్మవారి శాకంబరీ దేవి అలంకారం కు అవసరమైన 3 రకాల కూరగాయలు,2 రకాల పండ్లు16వ తేదీ సాయంకాలం దేవస్థానం నందు అందజేయగలరని తెలిపారు.శ్రావణమాసం సందర్భంగా మొదటి శుక్రవారం నంబూరి మోహన్ రావు ఆధ్వర్యంలో ఆగస్టు1వ తేదీ పుష్పయాగం నిర్వహించబడునని తెలిపారు.అలాగే ఆగస్టు 22వ తేదీ సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించబడునని భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపా కటాక్షములకు పాత్రులు కాగలరని తెలియజేశారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి పెన్ పవర్ - (ఆర్సీ ఇంచార్జ్ ) జులై 14**

కావలి పట్టణం బృందావనం కాలనీకి చెందిన వేమూరి పెద్దిశెట్టి సతీమణి వేమూరి ప్రమీల ఉత్తర క్రియల కార్యక్రమం లో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సోమవారం పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే కావలి పట్టణం కో-ఆపరేటివ్ కాలనీకి చెందిన గోనుగుంట భారతి ఉత్తర క్రియల కార్యక్రమం లో ఎమ్మెల్యే పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, దేవరకొండ శ్రీను, తిరివీధి ప్రసాద్, కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్, శ్రీరాం మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## సుద్దాల అశోక్ తేజ రచనలో సిఐటియు పాటలు

**తిరుపతి/పెన్ పవర్/జూలై 14**

ఈ ఏడాది డిసెంబరు 31నుంచి జనవరి 4 వరకు ఐదు రోజులు పాటు విశాఖపట్నంలో జరగనున్న అఖిలభారత మహాసభల సందర్భంగా సిఐటియు విశిష్టతను వివరించేందుకు పాటలను రచించేందుకు సుద్దాల అశోక్ తేజ అంగీకరించారు. తిరుపతి పర్యటనలో ఉన్న సుద్దాల అశోక్ తేజను సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, కందారపు మురళి కలిసి చర్చించారు. దేశంలో సిఐటియు ప్రభుత్వ రంగాన్ని కాపాడటానికి, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్వహించిన పాత్ర, విశాఖ ఉక్కు పరిరక్షణ, టీటీడీ లాంటి ఆధ్యాత్మిక క్షేత్రాలు, సాంసంగ్ లాంటి కార్పొరేట్ కంపెనీలు తదితరచోట్ల కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలను పరిష్కరించడానికి నిర్వహించిన పోరాటాలు తదితర అంశాలను వారు చర్చించారు. సిఐటియు అఖిలభారత మహాసభల సందర్భంగా దేశంలోని కార్మిక యోధులు రానున్నారని కోట్లాదిమంది కార్మికులు సమస్యలపై సీఐటీయూ నిర్వహిస్తున్న పాత్ర అభినందనీయమని.... తాను సంతోషంగా సిఐటియు విశిష్టతను వివరించటానికి రచనలు చేస్తానని నర్సింగరావుకు సుద్దాల అశోక్ తేజ హామీ ఇచ్చారు.



# భక్తులు కోర్కెలు తీర్చే త్రిముఖ దుర్గాంబికా దేవి... భైరవకోన









**సీతారాంపురం పెన్ పవర్ జూలై 14**

సి ఎస్ పురం మండలం అంబవరం కొత్తపల్లి గ్రామానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ప్రకాశం నెల్లూరు జిల్లా సరిహద్దుల్లో తూర్పు కనుమల మధ్య ఒక లోయలో భైరవకోన క్షేత్రం ఉంది. కొండల నడుమ అనేక లోయల మధ్య కొలువైయున్న అనేక దేవాలయాలు ఒక సమూహంగా ఉన్నాయి. అత్యంత ప్రాచీన పల్లవ దేవాలయానికి అభిముఖంగా 8 చిన్న దేవాలయాలు ఉన్నాయి అక్కడక్కడ చెక్కిన శిలలపై ఉన్న ఆధారాలను బట్టి ఇవి ఏడూ ఎనిమిది దశాబ్దాలకి చెందినట్లు తెలుస్తుంది. భైరవకోన ఎనిమిదవ హైందవ దేవాలయాలు ఉన్నాయి పల్లవ శిల్పకారుడైన దేరుకంతి శైలముని మొదలైన వారు భైరవకోన క్షేత్రాన్ని నిర్మించారని చరిత్ర చెబుతోంది భైరవకోన లోని మరో విశేషం అందాల ఎత్తైన కొండలపై ఉన్న లింగాల దరువు నుంచి ప్రవహించే 200 మీటర్ల ఎత్తు నుంచి పడుతూ ఇక్కడకు వచ్చే యాత్రికులను కనువిందు చేస్తుంది. ఇక్కడ ప్రతి పౌర్ణమి నాడు అమ్మవారికి విశేష పూజలు అందిస్తారు అలాగే. కార్తీక పౌర్ణమి నాడు ఇక్కడ పడే ప్రతిబింబం చూసేదానికి భక్తులు వందల సంఖ్యలో విచ్చేస్తారు. కార్తీక మాసం ఇక్కడ విశేషంగా జరుపుకుంటారు. మహాశివరాత్రి నాడు ఇక్కడికి భక్తులు ఇక్కడి నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి నలుమూలల నుంచి ఇచ్చేస్తారు. ఇక్కడ నిత్య అన్నదానం కూడా జరుగుతుంది. ఒకే కొండపై చెక్కిన శివలింగాలు భక్తులని బాగా ఆకట్టుకుంటాయి. సోమవారం నాడు విశేషంగా భక్తులు విచ్చేసి స్వామివారికి ప్రత్యేక జరుపుకుంటారు.

# ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం ఆపాలి

## ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ నాయకులు





**కావలి : పెన్ పవర్ - (ఆర్సీ ఇంచార్జ్ ) జులై 14**

స్మార్ట్ మీటర్ల ను ఇళ్లకు బిగించే విధానాన్ని మానుకోవాలని పెంచిన కరెంటు ఛార్జిలను తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ ఎక్స్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం వద్ద ధర్నా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కమర్షియల్ ఏ.ఈ. పి.వెంకటస్వామి కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగింపును ఆపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ట్రూ ఆప్ సర్దుబాటు చార్జీల పేరుతో 16 వేల కోట్ల రూపాయలు కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపిందని పెరిగిన కరెంటు చార్జీలు ప్రజలు కట్టలేక ఇబ్బందులు పడుతుండడంతో పెరిగిన కరెంటు చార్జీలను తగ్గించాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతుంటే మరల స్మార్ట్ మీటర్లు బిగించి ఎక్కువ కరెంటు చార్జీలు ప్రజల నుండి గుంజాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తున్నదని ప్రజలపై భారాలు వేసి ఆదానికి లాభాలు చేకూరుస్తున్నదని అన్నారు. గతంలో కరెంటు చార్జీల పెంపు స్మార్ట్ మీటర్లు బిగింపును అప్పుడు వ్యతిరేకించిన తెలుగుదేశం పార్టీ స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలకొట్టండి అని చెప్పినటువంటి నాయకులు ప్రస్తుత ప్రభుత్వం పాత విధానాలను తీసుకొచ్చి అమలు చేస్తున్నదని ఇది అన్యాయమని ప్రజల ఆస్తులను బడా పారిశ్రామ్మకవేత్తలకు ఆదాని అంబానీ లాంటి వారికి కట్టబెట్టేందుకు ప్రభుత్వం చూస్తున్నదని ఇది సరైన పద్ధతి కాదన్నారు. స్మార్ట్ మీటర్లు ఖరీదు 9000 వేల నుండి 17వేల రూపాయల వరకు ఉంటుందని ఈ డబ్బులను ప్రతినెల ఇన్స్టాల్మెంట్ పద్ధతిలో 93 నెలలు కట్టించుకుంటారని ఇది ప్రభుత్వానికి తగదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కరెంటు చార్జీలు తగ్గించాలని స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగించే పద్ధతి విరమించుకోవాలని ప్రజలపై భారాలు మోపే ఆలోచన ప్రస్తుత ప్రభుత్వం మానుకోవాలని ప్రజలపై భారాలు మోపాలని ప్రభుత్వం చూస్తే తీవ్ర ప్రజా పోరాటాలు జరుగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వై. కృష్ణమోహన్,జి. మధుసూదన్ రావు, బి.కిష్టయ్య, ఎం. వెంకటేశ్వర్లు సిపిఎం సీనియర్ నాయకులు ఎస్కే. అమీర్ భాషా, పి.తిరుపలు, మస్తాన్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 43 వినతులు

## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి/పెన్ పవర్/జూలై 14**



తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 43 వినతులు వచ్చాయని కమిషనర్ మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 15 మంది తమ సమస్యలు తెలుపగా, 28 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ కోరారు. సంజయ్ గాంధీ కాలని లో మురుగు నీటి కాలువలు శుభ్రం చేయాలని, కొర్లగుంట, మధురా నగర్ లో సి.సి.రోడ్లు ఏర్పాటు చేయాలని, సుందరయ్య నగర్ లో చెట్ల కొమ్మలు తొలగించాలని, దివ్యాంగుల పింఛన్ ఇప్పించాలని, కోటకొమ్మల వీధి లోని అన్నమయ్య హోటల్ వద్ద పరిసరాలు శుభ్రం చేయించాలని, గిరిపురం మెయిన్ రోడ్డు నందు కాలువ పూడిక తీసి నిర్మాణం చేయాలని, శివజ్యోతి నగర్ లోనీ ఖాళీ స్థలం కోర్టులో ఉన్నా కొంతమంది అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారు న్యాయం.చేయాలని, హోమ్ స్టే ల.పేరుతో నగరంలోని రోడ్లపై పార్కింగ్ చేయడంతో ఇబ్బందులు వస్తున్నాయని, నెహ్రూ నగర్ నందు డీకేటి భూమిలో నిర్మాణాలు చేస్తున్నారు అడ్డుకోవాలని, తిమ్మినాయుడు పాలెం లో తెలుగుగంగ నీరు ఇప్పించాలని, పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని కోరారు. తిలక్ రోడ్డులోనీ మ్యాన్ హోల్ పక్కన ఉన్న గుంట పూడ్చాలని, సంజయ్ గాంధీ కాలని లో స్క్రాప్ షాప్ వలన పెద్ద శబ్దాల తో ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని కోరారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# కౌలు రైతు కార్డుల కోసం ధరఖాస్తు చేసుకోండి: పోట్ల నరసింహారావు

**పెన్ పవర్ కారంపూడి జూలైవ14**

కౌలుకు పోలాలను తీసుకొని పంట సాగు చేసే రైతులందరూ కౌలు కార్డుల కొరకు ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పోట్ల నరసింహారావు మండలంలోని కౌలురైతులందరినీ కోరారు. సోమవారం మండల తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ తో కలిసి గ్రామ రెవిన్యూ అధికారులు మరియు గ్రామ వ్యవసాయ ఉద్యాన విహాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు . కారంపూడి మండలంలోని అన్ని గ్రామాలకు కలిపి 1711 కౌలు కార్డులు ఇవ్వ వలసి ఉండగా, ఇప్పటి వరకు 282 కౌలు కార్టులు మాత్రమే కౌలు దారులకు ఇవ్వటం జరిగిందని తెలిపారు. మిగిలిన కౌలు కార్డులన్నీ ఈ వారంలో పూర్తి చేస్తామని తెలిపారు. కౌలు కార్డు కావలసిన రైతులు భూమి యజమాని ఆధార్ కార్డు, పోలం పాసు పుస్తకం, కౌలుదారుని ఆధార్ కార్డు నకల్లు, కౌలుదారుని ఫోటో తో పాటుగా భూయజమాని అంగీకార పత్రము ఫారం-1 లను గ్రామ రెవిన్యూ అధికారికి గానీ లేదా గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులకు గానీ అందజేయాలని తెలిపారు. కౌలుకార్టులు ఉండటం వలన ప్రభుత్వ సంక్షేమ పధకాలైన అన్నదాత






సుఖీభవ, వడ్డీ లేని పంట రుణాలు, పంటల భీమా, పంట నష్టపరిహారం, పంట రుణాలు, పంటలను మద్దతు ధరలకు ప్రభుత్వం సేకరించినప్పుడు అమ్ముకోవటానికి మొదలగు పలు ఉపయోగాలు కలవు కావున మండలం లోని అందరు కౌలు రైతులు ఈ అవకాశాన్ని వెంటనే సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తిరుపతి యార్డ్‌లోని ఖాళీ జనరల్ కోచ్‌లో మంటలు చెలరేగడంతో రైలు సేవలకు ఎటువంటి అంతరాయం కలగలేదు.







**తిరుపతి/పెన్ పవర్/జూలై 14**

రైలు నంబర్ 04717 హిసార్ - తిరుపతి స్పెషల్ రైలులో షంటింగ్ ప్రక్రియలో భాగంగా ఈ ఖాళీ రైలును స్టెబ్లింగ్ యార్డ్‌లోకి తీసుకెళుతుండగా ఒక జనరల్ కోచ్‌లో మంటలు కనిపించాయి అప్రయతమైన రైల్వే అధికారులు వెంటనే మిగిలిన కోచ్‌ల నుండి దానిని వేరుచేసి మంటలను అగ్నిమాపక దళం బృందం సహాయం తో అవసరమైన అగ్నిమాపక చర్యలు చేపట్టి మంటలను ఆపివేయడం జరిగింది, ఈ సంఘటనకు గల కారణాలపై మరింత దర్యాప్తు చేస్తున్నాము అని అధికారులు తెలిపారు. ఈ సంఘటన వల్ల తిరుపతి రైల్వే స్టేషన్ నుండి బయటకు వెళ్లే/వచ్చే రైలు సేవలకు ఎటువంటి అంతరాయం కలగలేదు అని తెలిపారు.

## మురళీమోహన్‌ను సత్కరించిన పాఠశాల ఉపాధ్యాయులు

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 14**

మనం ఫౌండేషన్ దక్షిణ భారతదేశంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించి వారికి ఇచ్చే హైదరాబాదులో భారత పద్మ ప్రతిభ అవార్డు అందుకున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్ పాఠశాల హెచ్ఎం కర్ర అరుణ కుమారి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ" కృష్ణానది వరదల సమయంలో లంక గ్రామాల్లో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు స్టడీస్ పోవడం తరుపున చేసిన సేవలు అభినందనీయమని, పాత గ్రంథాలయ మిత్రుల సంఘం స్థాపించి గ్రంథాలయంలో నిరుద్యోగుల కోసం చేసిన సేవలు మరువలేనివని,అవార్డ్ రావడం అభినందనీయం అని అన్నారు. సిబ్బంది. నక్క వెంకటేశ్వర్లు,కె శివరామకృష్ణ,కే కుటుంబరావు,ఎస్టేట్ బాబు,శ్రీనివాస రావు, శైలజ ఆశలత, వెంకటస్వామి, విజయలక్ష్మి,బేబీ, రాణి,కిషోర్ తదితరులున్నారు.



## రామచంద్రపురం గ్రామంలో దళితులకు ఇచ్చిన భూమిని రీ సర్వే చేసి వారికి హద్దులు చూపించాలి

### సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా






**కందుకూరు పెన్ పవర్, జూలై 14**

వలేటివారిపాలెం మండలం లో రామచంద్రపురం గ్రామంలో ఇందిరా గాంధీ ప్రభుత్వ హయాంలో కందుకూరు ప్రాంత దళితులకు ఇచ్చిన 470 ఎకరాల ప్రభుత్వ భూములకు రీ సర్వే జరిపి అర్హులైన, సాగుదారులైన వారందరికీ పొజిషన్ చూపించాలని, భూముల పై హక్కులు కల్పించాలని సోమవారం కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం 270 ఎకరాలను 42 మంది దళితులకు అప్పటి ప్రభుత్వం అసైన్మెంట్ భూమిని ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని, కొద్దిమందికి పట్టాలు కూడా మంజూరు చేసిందని పేర్కొన్నారు. కానీ భూమి పొజిషన్ చూపించలేదు. దళితులు కాళ్లు అరిగేలా ప్రభుత్వ కార్యాలయాల వద్దకు తిరిగినా అదిగో ఇదిగో అంటూ వాయిదా వేస్తూ నేటికి పొజిషన్ చూపకుండా ఇబ్బందులు గురి చేసిందన్నారు. దీనిపైన న్యాయస్థానం ఆశ్రయిస్తే 9 మందికి మాత్రమే హద్దులు చూపించిందన్నారు. నేటికీ ఆన్లైన్ లో దళితుల పేర్లు ఉండగా, ఆ గ్రామంలోని అగ్రవర్ణం పెత్తందారులు ఆ భూమిని సాగు చేస్తూ, భూమిలోకి దళితులను రానివ్వకుండా అడ్డుపడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని, రీ సర్వే జరిపి, గతంలో ఎవరికైతే అసైన్మెంట్ పట్టాలు ఇచ్చారో, వారికి హద్దులు చూపించాలని, 42 మంది లబ్ధిదారులకు ఆ భూమిపై హక్కులు కల్పించేలా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని కందుకూరు సబ్ కలెక్టర్ వారిని కుమార్ కోరారు. ఆ భూమిని ఎవరైతే ఆక్రమించి ఆక్రమంగా సాగు చేస్తున్నారో వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాకు మద్దతుగా సామాజిక కార్యకర్తలు పాలేటి కోటేశ్వరరావు, డి సి హెచ్ మాలకొండయ్య, బి వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఆర్ మోహన్ మాట్లాడారు. అనంతరం కందుకూరు సబ్ కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చి సమస్యను వివరించారు. ఎవరి దగ్గర అయితే కచ్చితంగా పత్రాలు ఉన్నాయో వారికి భూమి దక్కేలా చేస్తానని, 42 మంది భూమి వివరాలు పరిశీలన చేస్తామని, పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో భూమి లబ్ధిదారులు దేవరకొండ. ఆదిలక్ష్మి, జే. సతీష్ కుమార్, మహేష్ బాబు, కిషోర్ బాబు, నక్క గంగాధర్, దారా వెంకటేశ్వర్లు, శ్యామల, శైలజ, మాల్యాద్రి, కె అగస్త్య, భాను ప్రసాద్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వరమే న్యాయం

### గ్రీవెన్స్ కు 94 అర్జీలు

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జూలై 14**

ప్రజలకు సత్వరమే న్యాయం అందించే అందుకే ప్రభుత్వం ప్రతి సోమవారం గ్రీవెన్స్ నిర్వహిస్తుందని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. ప్రజల నుండి వచ్చే వివిధ రకాల సమస్యల యొక్క ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా ప్రకాశం జిల్లా పోలీసులు పనిచేస్తున్నారు. గ్రీవెన్స్ కు మొత్తం 94 అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదుదారులతో పోలీస్ అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు, మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్సీ/ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డిటిసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్ రావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# కరేడు భూసేకరణపై అపోహలు వద్దు

### అసత్య ప్రచారాలను నమ్మవద్దు -మీ అందరికీ అండగా నేనుంటా -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు - కరేడు పంచాయతీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం













**ఉలవపాడు పెన్ పవర్, జూలై 14:**

ఇండోసోల్ కంపెనీకి సంబంధించి కరేడు ప్రాంత భూముల సేకరణలో ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకుండా చూసే బాధ్యత తనదని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టమైన హామీ ఇచ్చారు. మండలంలోని కరేడు పంచాయతీలోని టెంకాయచెట్లపాలెం గ్రామంలో సోమవారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామస్తులు తమకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తారని ప్రజలకు ఎమ్మెల్యే తెలియజేశారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు భూ సేకరణ గురించి ప్రస్తావించగా ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగదని, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వంతో అనేక సార్లు చర్చించి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు.. భూ సేకరణలో భాగంగా పల్లెపాలెం టెంకాయచెట్లపాలెం, బట్టిసోమయ్యయపాలెం, కొత్తపల్లిపాలెం రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. అభివృద్ధిని ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిందేనని అదే సందర్భంలో ప్రభుత్వానికి మనమందరం సహకరించాలన్నారు. ఒక రైతు బిడ్డగా రైతుల కష్టాలు బాధలు తనకు తెలుసు అన్నారు. భూ సేకరణ విషయంలో ఎవరి మాటలు నమ్మవద్దని అసత్య ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచించారు. ఏది ఏమైనా రైతుల ప్రయోజనాలే తనకు ముఖ్యమని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోని పెన్షన్ల పెంపుదల, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంత మందికి తల్లికి వందనం పథకం, నిరుద్యోగులు కొరకు డీఎస్సీ, రైతుల పెట్టుబడి సహాయం కింద త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నిధులు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చెందించేందుకు ప్రపంచం లోని మేటి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకురావడానికి యువ నాయకులు, మంత్రివర్యులు నారా లోకేష్ కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్యే తెలియజేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమానికి గ్రామస్తులు తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు.. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోవటం ఖాయమని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కోడూరు ఆదాము, వాయల అంకయ్య, పామంజి రామదాసు, వాయిల శ్రీను, ఆవుల యానాది, బాలమురళి, పామంజి పోలిశెట్టి, పోలుబోయిన శ్రీను, కన్నా ప్రసాద్, రాంబాబు, మెట్ట శ్రీనివాసుల రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఇండో సోల్ కంపెనీకి ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా






**కందుకూరు పెన్ పవర్,జూలై 14:**

ఇండోసోల్ మాకొద్దు- పంట పొలాలే మాకు ముద్దు అంటూ రైతు సంఘం,రైతు కూలీ, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కందుకూరు లోని సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏపీ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి. వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పచ్చని పంట పొలాలు, సముద్ర తీరం, సంవత్సరంలో మూడు పంటలు పండే భూములను మేము సెంటు కూడా ఇవ్వము, అవసరమైతే మా ప్రాణాలైనా ఇస్తాం కానీ, భూములను వదిలే ప్రసక్తే లేదని గ్రామ సభలో తీర్మానం చేశారు, జాతీయ రహదారిని దిగ్బంధనం చేశారు, ఎంతటి పోరాటానికైనా వెనకాడ బోమని, ఇండోసోల్ కంపెనీ వారే కరేడు ను వదిలి వెనక్కి పోవాలని రైతులు, వ్యవసాయ కూలీలు, మత్స్యకారులు, గిరిజనులు అంటున్న రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టడం ఏంటి అని ప్రశ్నించారు. 85శాతం ప్రజలు భూములు ఇవ్వమని, ఇండోసోల్ ను వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలంతా వ్యతిరేకిస్తుంటే, ప్రభుత్వ రాజ్యాంగబద్ధంగా మెజారిటీని పరిగణలోకి తీసుకొని కరేడును వదిలి వెనక్కి పోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ మాట్లాడుతూ కరేడు ప్రజలకు మద్దతుగా వామపక్షాలు గా సిపిఐ గా ముందుండి పోరాడుతామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కూడా ఈ పోరాటాన్ని ప్రజా వ్యతిరేకతను తెలిపామని పేర్కొన్నారు. సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ ఎ గౌస్ బాషా మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ కరేడులోని మొత్తం ప్రజలు వ్యతిరేకిస్తుంటే, ఏకపక్షంగా ప్రభుత్వం ఇండసోల్ పక్షం ఉండటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ ధర్నాలో సిఐటియు, ఐద్వా, ఐ ఎఫ్ టి యు, ఏఐటియుసి, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు కూలి సంఘం నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ ధర్నా కార్యక్రమం అనంతరం సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కి వినతి పత్రం సమర్పించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ కరేడు గ్రామసభలో ప్రజల తెలిపిన అభిప్రాయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపామని, ప్రభుత్వం చర్చించిన తర్వాత ఆ విషయాలను ప్రజలకు తెలుపుతామని, ప్రజా సంఘాల నాయకులకు మీటింగ్ వేసి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య, ఎస్.కె హుస్సేన్, ఆనందమోహన్, మురళి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దువ్వూరి జాన్, కత్తి సుజాత, పొట్లూరి రవి, సిఐటియు ఉలవపాడు మండల నాయకులు వీసం. విజయ్, ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్ మోహన్, రైతు కూలి సంఘం నెల్లూరు జిల్లా నాయకులు కే నాంచార్లు, చలంచర్ల వెంకటేశ్వర్లు, పిడిఎస్ యూ రాష్ట్ర నాయకులు ఎల్ రాజశేఖర్, సామాజికవేత్త పాలేటి కోటేశ్వరరావు, కరేడు గ్రామం నుండి గిరిజనులు, రైతు కూలీలు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త కి 10,000 ఆర్థిక సహాయం అందించిన షేక్ రఫీ



**కందుకూరు పెన్ పవర్, జూలై 14**

పట్టణంలోని 27వ వార్డు కు చెందిన వైసీపీ కార్యకర్త కొచ్చర్ల మాల్యాద్రి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిన వెంటనే వైసిపి పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ తక్షణమే స్పందించి మాల్యాద్రి ఇంటికి వెళ్లి తనని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శివప్రసాద్, అయ్యన్న, ఆదిలక్ష్మి, షేక్ బికారి పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కూటమి లక్ష్యం

### టిడిపి నాయకుడు అల్లం వెంకటేశ్వర్లు







**కందుకూరు పెన్ పవర్, జూలై 14**

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కూటమి ప్రధాన లక్ష్యమని టిడిపి సీనియర్ నాయకుడు అల్లం వెంకటేశ్వర్లు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు ఆదేశాలు మేరకు ఓగూరు గ్రామంలో టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి సమస్యలు ఏమైనా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. అల్లం వెంకటేశ్వర్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు బోగినేని వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు అల్లం రాదయ్య, దివి సుబ్బారావు, కంద్రా హరి, చల్లా మహేంద్ర, బోగినేని మణి, చల్లా శివరాం, పేరం రమేష్ సూరం బ్రాహ్మరెడ్డి,చల్లా నారాయణ, నూకతోటి మాలీరావు తదితరులు పాల్గొన్నారు.